


# మనం

చిత్తూరు । తిరుపతి

మంగళవారం 12 మార్చి 2026

4 పేజీలు





## 2026–27 ఆర్థిక సంవత్సరానికి
# విద్యాశాఖకు రూ.118.89 కోట్లు






- డిజిటల్ క్లాస్ రూములు, మౌళిక సదుపాయాలు
- విద్యా రంగ అభివృద్ధికి అగ్రపీఠం వేసిన టిటిడి

తిరుపతి, మార్చి 11,మనం న్యూస్:టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థల సమగ్ర అభివృద్ధికి 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ.118.89 కోట్ల నిధులను టిటిడి కేటాయించింది. అత్యాధునిక సాంకేతికత, విద్యార్థుల సామర్థ్యాల పెంపు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యా శాఖలో సమగ్ర మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో టిటిడి విద్యా శాఖలో జీతాలు మినహా అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు ఇలా ఉన్నాయి. 2021–22 సంవత్సరానికి రూ.24.37 కోట్లు, 2022–23 సంవత్సరానికి రూ.39.04 కోట్లు, 2023–24 సంవత్సరానికి రూ.33.08 కోట్లు, 2024–25 సంవత్సరానికి రూ.25.99 కోట్లు, 2025–26 సంవత్సరానికి రూ.13.08 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో భవనాల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి తదితర పనులు చేపట్టారు.ఈ ఏడాది 2026–27 ఆర్థిక సంవత్సరానికి శ్రీ ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ మరియు టిటిడి కలిపి విద్యాసంస్థలను మరింత ఆధునికరించి విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మొత్తం రూ.118.89 కోట్లు కేటాయించారు. టిటిడివిద్యా సంస్థల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఇటీవల జరిగిన సమీక్షలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో టిటిడి విద్యా సంస్థల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఈసారి రూ.118.89 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులతో టిటిడి విద్యా సంస్థలలో అదనపు తరగతి గదులు, అదనపు వసతి గదుల నిర్మాణం, పాఠశాలలు మరియు కళాశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి స్పోర్ట్స్, సాంస్కృతిక మరియు సహ పాఠ్య కార్యకలాపాలు, టీచింగ్ మరియు నాన్–టీచింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే విద్యార్థుల కోసం ఐఐటీ, నీట్, సీఏ, క్లాట్ తరహా కోర్సులు, స్కిల్ డెవలప్ మెంట్, జాబ్ ఓరియెంటెడ్ మరియు వృత్తి ఆధారిత కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు.అత్యాధునిక సాంకేతిక బోధనకు పెద్దపీట వేస్తూ డిజిటల్ క్లాస్ రూమ్స్, కంప్యూటర్లు, స్మార్ట్ ప్యానల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్ లు, వర్చువల్ కాన్ఫరెన్స్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే పాఠశాలలు, కళాశాలలలో ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, మొబైల్ మెడికల్ యూనిట్ సేవలు అందించడం వంటి చర్యలు చేపట్టనున్నారు.ప్రత్యేకంగా శ్రీ పద్మావతి మహిళా విద్యాసంస్థల (ఎస్పీడబ్ల్యూ జూనియర్, ఎస్పీడబ్ల్యూ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు)లో చదువుతున్న విద్యార్థినులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు.టిటిడి పాలక మండలి ఛైర్మెన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం. రవిచంద్ర, టిటిడి జేఈవో (వైద్యం & విద్య) డా. ఎ. శరత్ పర్యవేక్షణలో టిటిడి విద్యా శాఖను అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

## టిటిడి ట్రస్ట్ లకు రూ.20 లక్షల విరాళం



తిరుపతి, మార్చి 11,మనం న్యూస్:టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) కు రూ.10 లక్షలు విరాళం అందింది.ముంబైకి చెందిన రాజేంద్ర జ్యువెలరీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ లు బేరూలాల్ జైన్,మీనేష్ జైన్ లు ఈ విరాళాన్ని అందించారు.తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో టిటిడి ఈవో ముద్దాడ రవిచంద్రకు దాతలు విరాళం డీడీలను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను టిటిడి ఈవో అభినందించారు.

## రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

- ఎమ్మెల్యే పులివర్తి నాని



చంద్రగిరి, మార్చి 11 మనం న్యూస్ :చంద్రగిరి మండలం నారావారి పల్లెలో మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజ్యముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే పులివర్తి నాని రైతులకు అందించారు. పట్టాదారు పాస్ బుక్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నానికి తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, చంద్రగిరి తాసిల్దారు శివరామ సుబ్బయ్య, కూటమి నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.కందుల వారి పల్లి పంచాయతీలో రీసర్వే పూర్తి చేసి 218 మందికి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఎమ్మెల్యే నాని నారావారిపల్లి లోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు బుధవారం ఈ పాస్ పుస్తకాలను రైతులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రెవెన్యూ వారు నిర్వహించే భూముల రీసర్వేకి సహకరించాలని కోరారు. రీసర్వే ద్వారా భూ వివాదాలు తొలగిపోవడమే కాక,రైతులకు తమ భూములపై సర్వ హక్కులు లభిస్తాయని ఎమ్మెల్యే తెలియజేసారు. గత ప్రభుత్వంలో మాదిరిగా నాయకుల ఫోటోలతో పాసు పుస్తకాలు ఇవ్వటం లేదని,రాజముద్రతో ముద్రించిన పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన రోజే వైసీపీ ప్రభుత్వం అమలు చేయాలనుకున్న లోపభూయిష్టమైన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు పై

తొలి సంతకంచేసిన విషయాన్ని గుర్తు చేసారు.గత ఐదు సంవత్సరాలలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి వైసీపీ నాయకులు చరిత్రహీనులుగా మిగిలిపోయారన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో రీసర్వే పేరుతో రెవెన్యూ శాఖలో భారీగా అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు.వైసిపి ప్రభుత్వంలో భూరక్ష పథకం పేరుతో భూముల రీసర్వే కోసం సర్వే రాళ్లుకు సుమారు 600 కోట్ల రూపాయలతో మాజీ సీఎం ఫోటోతో పాటు లోగోలు ముద్రించడం జరిగింది అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో రైతులు ఈ విషయాలన్నీ ఆయన దృష్టికి తీసుకెళ్లటంతో, అధికారంలోకి వచ్చిన వెంటనే మీ భూమి మీ హక్కు చట్టాన్ని తీసుకువచ్చారని తెలియజేశారు. దానిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖలో రీ సర్వేలో నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఎలాంటి అవకతవకలకు చోటు లేని విధంగా రూపొందించి అందించిన పట్టాదారు పాసు పుస్తకాలను చూసిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి పంచాయతీ ఈవో నిరంతరం కృషి



చంద్రగిరి : చంద్రగిరి గ్రామపంచాయతీ అభివృద్ధికి రాత్రి పగలు తేడా లేకుండా పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డి కృషి చేస్తున్నారని చంద్రగిరి ప్రజలు హర్షత్వానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇదివరలో ఈవో చంద్రశేఖర్ రెడ్డి పంచాయతీ లోని ప్రతి ఇంటికి వెళ్లి పంచాయతీకి చెల్లించవలసిన పన్నులను మార్చి 5వ తేదీ లోపు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు తెలియజేసిన విషయం పాఠకులకు తెలిసినదే. అయినప్పటికీ ఇంకను పన్నులను చెల్లించని షాపు యజమానులు, ఇంటి యజమానులు వద్దకు బుధవారం రాత్రి 9:00 వరకు ఈవో చంద్రశేఖర్ రెడ్డి నేరుగా వెళ్లి పన్నులు వసూలు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పంచాయతీ ఈవో ఇప్పటివరకు చంద్రగిరికి ఎవరు రాలేదని, ఇలాంటివారు ఇంకా 10 సంవత్సరాల పాటు ఇక్కడే ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## రుయా ఆసుపత్రిలో ఉచితముగా గ్లకోమా పరీక్షలు చేయించుకోండి






తిరుపతి, మార్చి 11,మనం న్యూస్:ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి ప్రాంగణంలో గ్లకోమా పరీక్షలు మీద అవగాహన ర్యాలీ ని ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్లకోమా అనేది కళ్ళకు సంబంధించిన వ్యాధి, కంటి లోపల పీడనము పెరిగి కంటి నరాన్ని చచ్చుబడిపోయేటట్లు చేస్తుంది. తద్వారా నెమ్మదిగా కనుచూపు తగ్గిపోతుంది. గ్లకోమా ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనబడక పోవచ్చు. 40 ఏళ్లకు పైబడిన వ్యక్తులు తరచుగా కంటి అద్దాలు మార్చవలసి రావడం.వెలుతురు చుట్టూ రంగుల వలయం కనబడటం.తరచుగా తలనొప్పితో పాటు గా కంటి ఎరుపు, వాంతులు, కనుగ్రుడ్డి నొప్పి కలిగి ఉండటం. మొదలగు లక్షణాలు కనిపిస్తాయి అప్పుడు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కంటి విభాగమును సంప్రదించి ఉచితముగా సేవలను అందుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ గ్లకోమా వారోత్సవాల ర్యాలీ జండా ఊపి రుయా ఆస్పత్రి ప్రాంగణంలో అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రుయా ఆసుపత్రి,కంటి విభాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి మాట్లాడుతూ ఈ గ్లకామా పరీక్షలు అన్నీ కూడా ప్రభుత్వ ఆసుపత్రి లలో ఉచితముగా నిర్వహించబడుతుందని గ్లకోమా వారోత్సవాల సందర్భంగా అందరికి అవగాహన కల్పించి ముఖ్యముగా పిల్లలు, పెద్దలు మరియు వయోవృద్ధులకు ఈ పరీక్షలు ఎంతైనా అవసరమని ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేస్తూ ఆసుపత్రి ప్రాంగణంలో అందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్, డాక్టర్ శ్రీనివాసులు, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, కంటి విభాగ వైద్యులు డాక్టర్ సాధన, డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ లక్ష్మి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సిబ్బంది, జిల్లా వైద్యాధికారి కార్యాలయ సిబ్బంది, వైద్యులు, ఎస్వీ వైద్య కళాశాల యుజి,పిజి వైద్య విద్యార్థులు, నర్సింగ్ కళాశాల నర్సింగ్ విద్యార్థులు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం కార్యక్రమం...!



- ఎమ్మెల్యే పులివర్తి నాని.




చంద్రగిరి మార్చి 11 మనం న్యూస్ : మండల పరిధి నారావారిపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్విమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైద్యాధికారులు మరియు టిడిపి నాయకులు ఎమ్మెల్యే కు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ వైద్యం అందుతున్న తీరును డాక్టర్ పనితీరులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో క్యాన్సర్ రకాల వాటి నివారణ మార్గాలు గురించి తెలుసుకొని అక్కడ ఏర్పాటు చేసిన బ్యానర్లను పరిశీలించారు. క్యాన్సర్ అవగాహన కరపత్రాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్యాన్సర్ రహిత రాష్ట్రంగా ఉంచి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మొబైల్ క్యాన్సర్ స్కానింగ్ యూనిట్ పింక్ బస్ వైద్య శిబిరమును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గౌస్ బాషా, మండల అధ్యక్షులు బాలకృష్ణమూర్తి, సురేష్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్. నాయుడు కనిపించడం లేదన్నది అవాస్తవం

- ఖండించిన తిరుపతి ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ .



తిరుపతి మార్చి 11 మనం న్యూస్ : బి.ఆర్. నాయుడు కనిపించడం లేదని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ ఖండించారు. ఈ విషయంపై కొందరు అనవసరంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన కనిపించడం లేదని ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని సుగుణమ్మ గారు స్పష్టం చేశారు. ఇలాంటి అసత్య ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించవద్దని ఆమె కోరారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు కూడా స్పందిస్తూ, బి.ఆర్. నాయుడు గురించి వస్తున్న వార్తలు అసత్యమని తెలిపారు. సమాజంలో గందరగోళం సృష్టించే విధంగా తప్పుడు సమాచారం ప్రచారం చేయడం తగదని వారు పేర్కొన్నారు. ఇలాంటి అవాస్తవాలను ప్రజలు నమ్మవద్దని మన్నూరు సుగుణమ్మ , పార్లమెంట్ కార్యదర్శి రేవతి మరియు మహిళలు కోరారు.



## గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్ పివివ్యాక్సిన్.

- డాక్టర్ రాధా మాధవి.

పీలేరు మార్చి 11 మనం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా హెచ్ పివి వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా బుధవారం రేగల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాధా మాధవి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల నిండిన 15 సంవత్సరాలు పూర్తి కాని ఆడపిల్లలకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధా మాధవి మనం న్యూస్ తో మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల గర్భాశయం ముఖద్వార క్యాన్సర్ నివారణకు చక్కటి పరిష్కారం అని, వ్యాక్సిన్ వేసుకోక పోవడం వల్ల స్త్రీలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ సోకుతుందని దీనివల్ల అధిక రక్తస్రావం, మరణాలు సంభవించునని 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలు 15 సంవత్సరాల లోపు వారు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని ఈరోజు నుంచి మూడు నెలల కాల వ్యవధిలో 343 మంది ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ శైలజ, సిహెచ్ఓ సరస్వతి, హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు రాజీమని, చిన్నప్ప, ఆరోగ్య కార్యకర్తలు శివప్రసాద్ బాబు, మనోహర్ ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్ టీబీ కేసుల వాలిడేషన్ కోసం హూ కన్సల్టెంట్ డా. నితీష్ రామ్ పర్యటన




వాయల్పాడు, మార్చి 11,మనం న్యూస్: నేషనల్ ట్యూబర్ క్యులోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ (NTEP) కార్యక్రమంలో భాగంగా డీఎస్ టీబీ టీబీ కేసుల వాలిడేషన్ కోసం హూ కన్సల్టెంట్ డా. నితీష్ రామ్ సి హెచ్ సి కలికిరి మరియు మెడిక్కుర్తి పీహెచ్ సి పరిధిలో పర్యటించారు.ఈ సందర్భంగా గుర్తించిన టిబి పేషెంట్లను వారి ఇళ్ల వద్దకు వెళ్లి హోమ్ విజిట్ నిర్వహించి, చికిత్స తీసుకుంటున్న చికిత్స విధానం, ఔషధాలు సక్రమంగా వాడుతున్నారా లేదా అనే విషయాలను పరిశీలించారు.నిక్షయ్ పోషణ పథకం ద్వారా 1000 జమ అవుతుంది లేదా పోషణ కిట్పే దాతలు గుర్తింపు మరియు షెంట్లకు పూర్తి చికిత్స తీసుకోవాల్సిన అవసరం, పోషకాహారం తీసుకోవడం, మరియు కుటుంబ సభ్యులు జాగ్రత్తలు పాటించడం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా టిబి వ్యాధి నిర్మూలనలో భాగంగా కేసుల సరైన ధృవీకరణ జరుగుతుందని, పేషెంట్లు పూర్తిగా కోలుకునేలా వైద్య సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్య సిబ్బంది మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 'ఉద్యమి' క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం.



పీలేరు మార్చి 11 మనం న్యూస్:ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో పీలేరు కామాటంపల్లి సమీపంలో మంగళవారం చురుకుగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ. ఈ సందర్భంగా కలపరవి మాట్లాడుతూ పార్టీ ఉద్యమిక్రియాశీలక సభ్యులకు ప్రమాదం జరిగితే ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు జనసేన సాయం.దురదృష్టవశాత్తు సభ్యుడు మరణిస్తే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక భరోసా కల్పిస్తున్న పవన్ కళ్యాణ్.దేశంలో మరే రాజకీయ పార్టీ చేయని విధంగా వేలాది మంది కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్న జనసేన పార్టీలో ఉద్యమీలుగా సభ్యత్వం తీసుకోండి జీవితానికి భరోసా కల్పించుకోండి అని పార్టీ దిశ దశ నిర్ణయాలను ప్రజలకు తెలియజేస్తున్న జనసేన పార్టీ కలప రవి. ఈ కార్యక్రమంలో పీలేరు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ధన శేఖర్ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న శృంగేరి పీఠాధిపతి జగద్గురు విధుశేఖర భారతి మహాస్వామి



శ్రీకాళహస్తి, మార్చి 11, మనం న్యూస్:శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి జీ బుధవారం ఉదయం శ్రీకాళహస్తికి విచ్చేసి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. బుధవారం ఉదయం 9.45 గంటలకు ఆలయానికి చేరుకున్న మహాస్వామి వారిని ఆలయ మొదటి గోపురమైన భిక్షాల గోపురం వద్ద శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు సాదరంగా ఆహ్వానించారు.అనంతరం మహాస్వామి వారికి స్వామి అమ్మవార్ల అభిషేకం, దర్శనం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులచే వేద ఆశీర్వచనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు గురప్ప శెట్టి, గోపీనాథ్, పగడాల మురళి, లక్ష్మమ్మ, సావిత్రి, ప్రధాన అర్చకులు సంబంధం, గురుకుల్ కరుణాకర్ గురుకుల్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏఈఓ హేమామాలిని, లోకేష్ బాబు, పర్యవేక్షకులు నాగభూషణం, శ్రీహరి, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, వేద పండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి , క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్

- స్కౌట్ శిక్షణతో బంగారు భవిష్యత్తు,
- యూనిట్ లీడర్ల సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష.



మదనపల్లె, మార్చి 11,మనం న్యూస్:దేశభక్తి , క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్ అని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష అన్నారు. బుధవారం మధ్యాహ్నం మదనపల్లి లోని హోప్ మున్సిపల్ హై స్కూల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ శిక్షణతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సమకూరుతుందన్నారు. స్కౌట్ లో చేరడం ద్వారా విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులతో, గురువులతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి అవకాశం ఉంటుంద న్నారు. నిజజీవితంలో విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. హార్స్లీ హిల్స్ లోని స్కౌట్ ప్రాంతీయ శిక్షణ కేంద్ర మరమ్మతులకు 50, 000 విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మరొ క ముఖ్య అతిథి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూన్ని రకాల ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో స్కౌట్ యూనిట్లను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని అన్నారు. స్కౌట్ నందు చేరి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో స్కౌట్ ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయడం జరుగుతూ ఉందన్నారు. అనంతరం ఇటీవలే బేసిక్ మరియు అడ్వాన్స్ శిక్షణ పూర్తి చేసుకున్న స్కౌట్ మాస్టర్ లకు, గైడ్ కెప్టెన్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ టి లక్ష్మీకర్, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఆపదమిత్ర కోఆర్డినేటర్ గురునాథరెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు సిద్దారెడ్డి, అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ ఈశ్వరయ్య, మహమ్మద్ ఖాన్, హర్షవర్దన్ రెడ్డి, లక్ష్మీపతి , విద్యాధరరావు, మధుకర్ రెడ్డి, గైడ్ కెప్టెన్లు రమా భార్గవి, షమభాను, గీత, స్కౌట్ మాస్టర్లు గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

# నెల పొడవునా మహిళలకు ఉచిత కంటి పరీక్షలు అందించేందుకు 'గిఫ్ట్ హర్ క్లియర్ విజన్' ప్రచారాన్ని ప్రారంభించిన డా. అగర్వాల్స్ ఐ హాస్పిటల్

- తమ జీవితాల్లో ముఖ్యమైన ప్రతి మహిళకు కంటి పరీక్ష చేయించాలనే ప్రతిజ్ఞ చేయాలని దేశవ్యాప్తంగా ప్రజలను ప్రోత్సహించే కార్యక్రమం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించిన ఈ కార్యక్రమంలో నెల పొడవునా మహిళలకు ప్రత్యేక అవుట్ పేషెంట్ కన్సల్టేషన్ సౌకర్యం



తిరుపతి, మార్చి 11, 2026: డా. అగర్వాల్స్ ఐ హాస్పిటల్ దేశవ్యాప్తంగా మహిళలకు ఉచిత కంటి పరీక్షలు మరియు కన్సల్టేషన్ లు అందించేందుకు 'గిఫ్ట్ హర్ క్లియర్ విజన్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. దేశంలోని 280కి పైగా ఐ హాస్పిటల్స్ మరియు విజన్ కేర్ సెంటర్ల ద్వారా సుమారు పది లక్షల మహిళలకు ఉచిత కంటి పరీక్షలు అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. భారతదేశంలో మహిళలు కుటుంబ బాధ్యతలు, సంరక్షణ పనులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల నివారించగలిగే చూపు కోల్పోయే సమస్యల ప్రమాదం ఎక్కువగా ఉండటం ఒక కీలక సమస్యగా ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆసుపత్రి తెలిపింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 సందర్భంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ముఖ్యమైన మహిళకు ఉచిత కంటి పరీక్ష చేయించేందుకు ప్రతిజ్ఞ చేయాలని ఆసుపత్రి కోరుతోంది. ఇందుకోసం https://www.dragarwal.com/womens-day-2026/ వెబ్ సైట్ లో ఉన్న సులభమైన 30 సెకన్ల ప్రతిజ్ఞ ఫారాన్ని పూరించడం ద్వారా డిజిటల్ గా పాల్గొనవచ్చు. లేదా 9003888444 నంబర్ కు కాల్ చేసి ఉచిత కంటి పరీక్ష కోసం ఒక మహిళను నామినేట్ చేయవచ్చు. నామినేషన్ నమోదు అయిన వెంటనే ఆసుపత్రి ప్రతినిధులు ఆ మహిళను సంప్రదించి, సమీపంలోని డా. అగర్వాల్స్ ఐ హాస్పిటల్ కేంద్రంలో మార్చి 8 నుంచి 31, 2026 మధ్య ప్రాధాన్యతతో ఉచిత కంటి పరీక్ష అపాయింట్ మెంట్ ను బుక్ చేస్తారు.చీఫ్ క్లినికల్ ఆఫీసర్ & సీనియర్ ఆఫ్తాల్మాలజిస్ట్ డాక్టర్ అశ్విన్ అగర్వాల్ వ్యాఖ్యానంలో, "అధ్యయనాలు చూపిస్తున్నాయి, మహిళలకు అంధత్వం వచ్చే అవకాశం 35% ఎక్కువగా ఉండగా, కాట్రాక్ట్ సర్జరీలకు ప్రాప్యత తక్కువగా ఉంది. కుటుంబ బాధ్యతలు, సాంస్కృతిక ప్రభావాలు, ఆర్థిక పరిమితులు కారణంగా మహిళలు సమయానికి కనుప్రకాశ సేవలను పొందలేకపోవడం వల్ల నివారించగల కనుప్రకాశ నష్టం ప్రమాదంలో ఉంటారు," అని చెప్పారు.కన్సల్టెంట్ ఆఫ్తాల్మాలజిస్ట్ డాక్టర్ దగ్గుల దేవి భరతి చెప్పినట్లుగా, "ఈ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా మహిళలకు ఉచిత సంపూర్ణ కంటి పరీక్షలు మరియు క్లినికల్ కన్సల్టేషన్లు అందించనున్నాం. ప్రారంభ మరియు స_regular కంటి పరీక్షలు నివారించగల కనుప్రకాశ సమస్యలను గుర్తించడంలో ముఖ్య పాత్ర వహిస్తాయి, సకాలంలో వైద్య పరీక్ష మరియు సరైన చికిత్స పొందడానికి అవకాశం ఇస్తాయి," అని తెలిపారు.హాస్పిటల్ అన్ని కేంద్రాల్లో వారంలో మరియు వారం చివరలో మహిళల కోసం ప్రాధాన్యత కలిగిన కన్సల్టేషన్ గంటలను ఏర్పాటు చేసింది. ఈ ప్రత్యేక గంటల్లో, ఆఫ్తాల్మాలజిస్టులు సౌకర్యవంతమైన మరియు ఫోకస్ డ్ కన్సల్టేషన్లు అందిస్తారు. నామినేట్ అయిన మహిళలు వేగవంతమైన చెక్ ఇన్ మరియు వ్యక్తిగత కన్సల్టేషన్ ప్రాంతాలను ఆదివారం రోజుల్లో పొందుతారు. ఈ నెట్ వర్క్ ద్వారా సమన్వయ పద్ధతిలో అమలు చేయడం ద్వారా, మహిళల కోసం ప్రతిరోజూ నివారించగల కనుప్రకాశ పరీక్షలపై అవగాహనను పెంపొందించడానికి ఈ పథకం లక్ష్యంగా పెట్టుకుంది.

# శ్రీ అహోబిల మఠం పీఠాధిపతి శ్రీవన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామీజీకి టీటీడీ పెద్ద మర్యాద



తిరుమల,మార్చి 11, మనం న్యూస్:కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లాలోని సుప్రసిద్ధ శ్రీ అహోబిల మఠం పీఠాధిపతి శ్రీవన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామీజీ బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మ్రొక్కులు చెల్లించుకున్నారు.స్వామీజీ ముందుగా తిరుమలలోని పాత అన్నదాన భవనం వద్ద గల రావిచెట్టు వద్దకు చేరుకున్నారు. టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో కే.వీ మురళి కృష్ణ, అర్చకస్వాములు, టీటీడీ ఆలయ పెద్ద మర్యాదలతో శ్రీవన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామీజీకి ఇస్తికఫాల్ స్వాగతం పలికి శ్రీబేడీ ఆంజనేయ స్వామివారి దర్శనం చేయించారు.అక్కడ స్వామీజీకి ఆలయ అర్చకులు శఠారి సమర్పించి మేళతాళాల మధ్య శ్రీవారి ఆలయం మహాద్వారం గుండా ఆలయం లోనికి తీసుకొని వెళ్లి స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఆలయం లోనికి ప్రవేశించిన శ్రీవన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామీజీ వారు ముందుగా ఆలయంలోని ధ్వజస్తంభానికి నమస్కరించుకొని స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.శ్రీ అహోబిల మఠం 46వ పీఠాధిపతిగా శ్రీవన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామీజీ వారు కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పోటు పేష్కార్ మునిరత్నం, పారుపత్యేదార్ హిమత్ గిరి, శ్రీవారి ఆభరణాల ( బొక్కసం ) ఇన్ ఛార్జ్ గురురాజ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సిన్ తోనే బాలికలకు ఆరోగ్య భవిష్యత్...! డాక్టర్ సుమంత్.



చిన్న గొట్టిగల్లు మార్చి11 మనం న్యూస్:హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల వచ్చే గర్భశయ క్యాన్సర్లను రాకుండా ముందస్తు జాగ్రత్త కోసం గార్డసిల్ -4 ,క్వాడ్రివాలెంట్ 6,11,16,18 వంటి రకాల వ్యాక్సిన్ లను తప్పనిసరిగా బాలికలు వేయించుకోవాలని అని డాక్టర్ సుమంత్ కోరారు .బుధవారం యర్రావారిపాలెం మండలం నెరబైలు పి. హెచ్. సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుమంత్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ టీకా ద్వారా పూర్తిగా నివారించగల ఏకైక క్యాన్సర్ అని అన్నారు. భవిష్యత్తులో బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు హెచ్ పి వి టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. 14 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు మాత్రమే ఈ టీకాలను వేయించుకోవడానికి అర్హులని అన్నారు. ప్రతిరోజు హెచ్ పి వి టీకా అందుబాటులో ఉంటుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఇలాంటి వ్యాక్సిన్లు పూర్తిగా ఉచితం అన్నారు. అర్హులైన బాలికలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులలో హెచ్ పి వి వ్యాక్సిన్లు అందుబాటులో ఉంటాయని అన్నారు. వ్యాక్సిన్ వేయించుకునే ముందు అల్ప ఆహారమైన తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ్, ఎం పి హెచ్ ఓ రత్నయ్య, ఏ ఎన్ ఎం లు స్వప్న,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో టీచర్స్ అండ్ పేరెంట్స్ మీటింగ్




కిరి మార్చి 11 మనం న్యూస్ :విద్యాభివృద్ధి, సత్ప్రవర్తన పై విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యం తో ఎప్పుడికప్పుడు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రావూరి ప్రసన్న లక్ష్మి సూచించారు. కలికిరి సమీపంలోని టేకలకోన నందు గల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల లో బుధవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సెలవుల్లో ఇంటికి వచ్చిన పిల్లలకు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంచాలన్నారు. రోజుకు రెండు గంటలైనా చదువు పై శ్రద్ధ వహించేలా చూడాలని కోరారు. తమ పిల్లల చదువులు ఇక్కడి తో ఆగిపోకుండా ఉన్నత చదువులు చదివించాలని కోరారు. ఉన్నత చదువుల తో ఉన్నత ఉద్యోగాలు పొంది సమాజంలో గౌరవం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎ. దామోదర, పి. హర్షవర్ధిని, మానస, త్రివిక్రమరాజు,హిమబిందు, వరలక్ష్మి, జ్యోత్స్న, గురుప్రకాష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పూతలపట్టులో పండిటదిన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం

పూతలపట్టు మార్చి 11 మనం న్యూస్: పూతలపట్టలో పండిటదిన దయాల్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ అభియాన్కార్యక్రమం బుధవారం జరిగింది ఈ కార్యక్రమం పూతలపట్టు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎం,ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిందికార్య క్రమానికి మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు ఉపాధ్యక్షులు జీకే చౌదరి ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు నారాయణస్వామి నాయుడు సోమశేఖర్ చౌదరి శంకర్ నాయుడు మండల కమిటీ నుంచి ఎం సుశీల్ పలక శివ బాలకృష్ణ లక్ష్మీపతి కార్యకర్తలు పాల్గొన్నారు కార్యక్రమానికి పాల్గొన్న వక్తలు పలువిషయంపై చర్చించారు పో పూతలపట్టు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం మండల బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ ని అభినందించారు కార్యక్రమాలు మరెన్నో చేయాలని ప్రసాద్ కు సూచించారు

## మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ పూతలపట్టు

- శృంగేరి పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



శ్రీకాళహస్తి, మార్చి 11, మనం న్యూస్ :శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామీజీనీ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం తరఫున మంత్రి మహాస్వామి వారిని భేటీ అయ్యారు.ఈ సందర్భంగా శృంగేరి పీఠాధిపతి ఆశీస్సులు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్వీకరించారు. రాష్ట్ర ప్రజలపై శృంగేరి గురువుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ సభ్యులు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, పగడాల మురళి, లక్ష్మమ్మ, సావిత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 13 లక్షల వ్యయంతో పీలేరులో అభివృద్ధి కార్యక్రమాలు.



పీలేరు మార్చి 11 మనం న్యూస్: పీలేరులో 13 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పీలేరు గ్రామపంచాయతీ, ప్రాంతీయ వైద్య వైద్యశాలలకు 5 లక్షలు రూపాయలు తో సిమెంట్ రోడ్ ప్రహరీ గోడ, తిరుపతి రోడ్డు సాయిరజక కాలనీకి 8 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు వేయడమైనదని ప్రాంతీయ వైద్యశాల సూపర్టెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అభివృద్ధి కమిటీ మెంబర్స్ కోటపల్లి బాబు రెడ్డి పోలిశెట్టి సురేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రమణారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, చెన్నారెడ్డి వీధి హరి, మైనార్టీ నాయకులు షౌకత్ ఆలీ మహిళా నాయకురాలు రమాదేవి, షమ్మా ,లక్ష్మీకాంతమ్మ, చంద్రలేఖ, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎన్. కండ్రిగలో వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పాల్గొనవసిందిగా మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు పిలుపు



బి.ఎన్. కండ్రిగ, మార్చి11, మనం న్యూస్:ఎస్సార్ సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బి.ఎన్. కండ్రిగ మండలంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు తెలిపారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం జరగనుంది.ఈ సందర్భంగా వైఎస్సార్ గారి విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం గురువారం ఉదయం 9:30 గంటలకు జరుగుతుందని తెలిపారు.మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు, అలాగే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వైయస్ ఆర్ ఆదర్శాలను అనుసరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న బ్యాండ్ మేళం సినిమా బృందం !



పూతలపట్టు కాణిపాకం మార్చి 11మనంన్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామిని బుధవారం బ్యాండ్ మేళం సినిమా బృందం దర్శించుకున్నారు స్వామివారిని దర్శించుకున్న వారిలోప్రముఖ సినీ రచయిత కోనవెంకట్ కామెడీ యాక్టర్ అవినాష్, హీరో, హీరోయిన్ హర్ష్ రోషన్ శ్రీదేవి స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు.



## శ్రీకాళహస్తి వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు శ్రీనాథ్ మృతి పట్ల అంజూరు తారక శ్రీనివాసులు ప్రగాఢ సంతాపం

శ్రీకాళహస్తి, మార్చి11,మనంన్యూస్:శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కీ.శే. శ్రీనాథ్ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రీనాథ్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించారు. మృతదేహంపై పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శ్రీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ బాధను తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ఆ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర స్వామి వారిని ప్రార్థించారు.శ్రీనాథ్ మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో శ్రీ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు ఉత్తరాది శరవణ కుమార్,కంట ఉదయ్ కుమార్,ఎం.ఆర్.మురళి యాదవ్,కొల్లూరు హరినాథ్ నాయుడు,వేలూరు రమేష్, జాజాల ముని,ముని కుమార్ తదితరులు ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన సంఘ సేవకులు యల్లంపాటి కోటేశ్వర బాబు



శ్రీకాళహస్తి, మార్చి11,మనం న్యూస్:శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కర్ పేట, పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రిని సంఘ సేవకుడు యల్లంపాటి కోటేశ్వర బాబు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 65 మంది విద్యార్థులకు పెన్ లు, పెన్సిళ్లు, స్కేల్ లు వంటి పరీక్షలకు అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోటేశ్వర బాబు సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

## వెదురు కుప్పం జడ్పీ పి హెచ్ హై స్కూల్ ను సందర్శించిన ఎంపీడీవో పురుషోత్తం



వెదురుకుప్పం. మనం న్యూస్ మార్చి 11: వెదురుకుప్పం మండలం కేంద్రంలో బుధవారం ఎంపీడీఓ పురుషోత్తం, 10వ తరగతి పరీక్షల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెదురుకుప్పం జెడ్ పి హెచ్ హైస్కూల్ ని సందర్శించి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం, మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్న 10వ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందించి, అమలు చేయడం జరిగిందనీ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ శివశంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ గా సంగరాజు అశ్విని నియామకం



తిరుపతి, మార్చి 11, మనం న్యూస్:ప్రముఖ అంతర్జాతీయ సంస్థ 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' దక్షిణ భారత దేశ చీఫ్ కో- ఆర్డినేటర్ గా తిరుపతికి చెందిన సంగరాజు అశ్విని నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు ఆమెకు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. అశ్విని విద్యార్హతలు, ఆమెకు ఉన్న అనుభవం మరియు నైపుణ్యాలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు సంస్థ పేర్కొంది. తమ సంస్థ అభివృద్ధిలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది. ఆమె ఇకపై ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ మిస్టర్ బింగి నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఇటువంటి సంస్థలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల అశ్విని సంతోషం వ్యక్తం చేశారు. ఈ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కరానికి చర్యలు ఎంపీడీవో ఏపీఆర్ కుమార్

శాంతిపురం మండలం మార్చి 11 మనం న్యూస్ అనికెర గ్రామ పంచాయతీలో గల బ్రాహ్మణ కొత్తూరు మరియు బెళ్ళకోగిల గ్రామాలలో ట్రాన్స్ పార్మర్ రిపేరు కారణంగా నీటి సమస్య వున్నదని గ్రామస్తుల వద్ద నుండి ఫిర్యాదు వచ్చినందున ఎంపీడీఓ ఏ పీ ఆర్ కుమార్, పి డి ఓ వనిత ఇంజనీరింగ్ సహాయకులు దీప కలిసి బ్రాహ్మణ కొత్తూరు మరియు బెళ్ళకోగిల గ్రామాలను పరిశీలించారు. ప్రస్తుతం బెళ్ళకోగిలలో దూరంగా వున్నటువంటి ట్రాన్స్ పార్మర్ ను త్రాగునీటి బోరు దగరకు మార్చాలని, బ్రాహ్మణకొత్తూరులో వున్న ట్రాన్స్ పార్మర్ కు హెచ్ పి సామర్థ్యం లేనందున త్రాగునీటి సమస్య ఎదురవుతున్నదని, కొత్త ట్రాన్స్ పార్మర్ అమర్చితే సమస్య తీరుతుందని దీనికి ప్రతిపాదనలు తయారు చేసి, రెస్కో శాఖ వారి ప్రతిపాదనలు పంపి నీటి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీఓ తెలిపారు. అలాగే కొత్త ట్రాన్స్ పార్మర్లలో అక్రమముగా కరెంటు తీసుకొనే వారిపై చర్యలు తీసుకుంటామని, దీనికి రైతులు, గ్రామస్తులు సహకరించాలని ఎంపీడీఓ తెలిపారు



## ఆర్టీసీ కార్మికుల పక్షపాతి పలిశెట్టి దామోదర్ రావు

– ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ప్రశంసలు

మదనపల్లె, మార్చి 11,మనం న్యూస్ : ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏపీ జేఏసీ అమరావతి జనరల్ సెక్రటరీ పలిశెట్టి దామోదర్ రావు ఆర్టీసీ కార్మికుల పక్షపాతి అని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ప్రశంసించారు.బుధవారం దామోదర్ రావు జన్మదిన వేడుకలు మదనపల్లి 1,2 డిపోల వద్ద ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సీఏ బాబు,మదనపల్లి వన్ డిపో జాయింట్ సెక్రటరీ బి.మధు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి వన్ అండ్ టు డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి మరియు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి కుమార్ హాజరయ్యారు.ఇందులో భాగంగా ఆర్టీసీ కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి దామోదర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఈ వేడుకలకు హాజరైన సిబ్బందికి ఎంప్లాయిస్ యూనియన్ లోగోతో రూపొందించిన కీచైన్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా నాగూర్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సు కోసం దామోదర్ రావు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని,కార్మికుల డిమాండ్ల సాధనకై ఆయన అలుపెరుగని కృషి చేస్తున్నారని కొనియాడారు.ఆయన సారథ్యంలో ఎంప్లాయిస్ యూనియన్ మరింత బలంగా రూపుదిద్దుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.నిరంతరం ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి పరితపించే దామోదర్ రావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్ ఆలీ,మదనపల్లి టూ డిపో సెక్రటరీ పూల శ్రీనివాసులు,ఏడిసి బేగ్,ఏడి సివీఆర్ మూర్తి,డి.నాగేంద్ర,నాగేశ్వర,చరణ్ సింగ్,ఎల్లప్ప,హుస్సేన్,రాజశేఖర్లతోపాటు దాదాపు 60 మందిపైగా యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామ కార్యాలయాలలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

- ఎంపీడీవో ఏపీఆర్ కుమార్



శాంతిపురం మండలం మార్చి 11 మనం న్యూస్:మండలములోని గ్రామాలలో స్వర్ణ గ్రామం కార్యాలయ సిబ్బంది పనివేళలు ఉదయం 10.30 గం,,ల నుండి సాయంకాలం 5 గం,,ల వరకు ఖచ్చితముగా అందుబాటులో వుండి ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించాలని ఎంపీడీఓ ఏపీ ఆర్ కుమార్ ఆదేశించారు. మండలములోని అనికెర మఠం స్వర్ణ గ్రామం కార్యాలయాలను అకస్మికముగా తనిఖీ చేశారు. ఈ సంధర్భముగా ఎంపిడిఓ మాట్లాడుతూ సిబ్బంది పనివేళలో అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది సిబ్బంది వివిధ కారణాలతో గైర్హాజరు అవుతున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. స్వర్ణగ్రామం సిబ్బంది పేరు ఫోన్ నెంబర్లు సచివాలయము బయట నోటీసు బోర్డులో వుంచుతామని తెలిపారు. ప్రజలు దీనిని గమనించి సంభందిత సిబ్బందిని సంప్రదించాలని ఎంపీడీఓ తెలిపారు. బుధవారం సుమారు 16 మంది గైర్హాజరయ్యారని వీరికి షోకాజు నోటీసులు జారీచేశామని,సరైన కారణము లేనిచో తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు.

## త్రిమూర్తుల కళ్యానోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ




వెదురుకుప్పం. మనం న్యూస్ మార్చ్ 11:వెదురుకుప్పం మండలంలోని బ్రాహ్మణ పల్లె సమీ పంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఏప్రిల్ ఒకటో తేది రాత్రి మూర్తుల కళ్యానోత్సవం జరగనున్న సందర్భంగా పోస్టర్ల ను ఆవిష్కరిస్తున్న ఏక వీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి, మాజీ సర్పంచ్ చాణక్య ప్రతాప్,యువకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్ కే ఎస్ ఆర్ ప్రభుత్వ హైస్కూల్ వార్షిక క్రీడా దినోత్సవం




కార్వేటి నగరం. మార్చి 11. మనం న్యూస్: ఆర్.కే.ఎస్.ఆర్ ప్రభుత్వ హైస్కూల్ నందు ఈరోజు వార్షిక క్రీడా దినోత్సవం ఘనంగానిర్వహించారు అధ్యక్షులు గా పాఠశాల ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయులు ఉమాశంకర్ ముఖ్య అతిథితులుగా కార్వేటినగరం గ్రామ సర్పంచ్ ధనంజయ వర్మ. ఎస్.ఐ.తేజస్విని స్కూల్ కమిటీ చైర్మెన్ షేక్ సందాని పాల్గొన్నారు, ముఖ్య అతిథితులు మాట్లాడుతూ పిల్లలు అందరూ క్రీడల్లో పాల్గొని స్కూల్ కు మంచి పేరు తీసుకు రావాలని,విద్యతో పాటు క్రీడలు మానసిక ఆరోగ్యంతో ,ఉల్లాసంగా ఉంటారని పరిశుభ్రత పాటించాలని ప్రతి విద్యార్థి రాబోయే రోజుల్లో సొంత ఊరి కోసం. దేశం కోసం పేరు తీసుకు రావాలని చెప్పడం జరిగింది,అనంతరంక్రీడలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందచేశారు కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయ వర్మ. ఎస్. ఐ.తేజస్విని. ఎస్.ఎం.సి.చైర్మెన్ షేక్ సందాని.ఉపాధ్యాయులు ఉమాశంకర్.మాండవ్య.రవి. అరుణ.రమేష్ పాల్గొన్నారు..

# అనునిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన నంది సర్కిల్

▪ చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



శ్రీకాళహస్తి రూరల్,మార్చి 11,మనం న్యూస్: శ్రీకాళహస్తి పరిసర ప్రాంతమైన నంది సర్కిల్ ప్రాంతం అనునిత్యం రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. రహదారి రద్దీ ఎక్కువగా ఉండటం, వాహనాలు అతివేగంగా ప్రయాణించడం, సరైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సర్కిల్ నందు ఎటు చూసినా వాహనాలను నిలిపివేయడం జరుగుతూ ఉంది.ఇటీవల జరిగిన కొన్ని ఘటనల్లో పలువురు గాయపడగా, కొన్ని సందర్భాల్లో ప్రాణ నష్టం కూడా సంభవించే ప్రమాదం పొంచి ఉంది.శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని వార్తలు వెల్లడిస్తున్నాయి.ప్రత్యేకించి ఉదయం మరియు సాయంత్రం వేళల్లో భారీగా వాహనాల రాకపోకలు ఉండటం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు పెట్టడం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకుంటే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.కాబట్టి నంది సర్కిల్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్థానిక ప్రజలు మరియు వాహనదారులు కోరుతున్నారు.

# రైతులు ఈ పంట నమోదు వివరాలను తెలుసుకోండి: ఏవో మమత

▪ గంగిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రంలో ఈ పంట నమోదు వివరాలపై సామాజిక తనిఖీ సభ



రామచంద్రపురం.:మండలంలో రబీ సీజన్ లో రైతులు సాగుచేసిన పంటలను రైతు సేవా కేంద్రాల వ్యవసాయ శాఖ సిబ్బంది నమోదు చేసిన ఈ క్రాఫ్ నమోదు వివరాలను రైతులు తెలుసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిణి బి మమత అన్నారు. బుధవారం గంగిరెడ్డిపల్లి రైతు సేవ కేంద్రంలో ఈ క్రాప్ నమోదుపై సామాజిక తనిఖీ బహిరంగ సభ జరిగింది. . రైతు సేవ కేంద్రాలలో ఈ పంట నమోదు చేసిన వివరాలను రైతులకు వివరించారు. అన్ని రైతు సేవ కేంద్రాలలో ఈ క్రాప్ నమోదు జాబితాపై రైతు సదస్సులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. రైతు సేవ కేంద్రాలలో ఈ క్లబ్ నమోదు జాబితాను అందుబాటులో ఉంచుతామన్నారు. ఆ జాబితాను ప్రతి రైతు పరిశీలించుకోవాలని కోరారు. ఏమైనా పంట నమోదులో మార్పులు ఉంటే సరి చేసుకునేందుకు సంబంధిత రైతు సేవ కేంద్రాల్లోని వి ఏఏల దృష్టికి తీసుకువచ్చి, గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందించేందుకు ఈనెల 16వ తేదీ వరకు గడువు ఉందని చెప్పారు. గంగిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో 155 మంది రైతులకు గాను 243 ఎకరాల్లో అన్ని రకాల పంటలకు సంబంధించిన వివరాలను ఈ క్రాఫ్ నమోదు చేసినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏఈఓ భాగ్యలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

# కోరా చరణ్ & జననిలకు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆశీర్వాదం.

రామచంద్రపురం: మండలంలోని మిట్ట కండ్రిగ గ్రామానికి చెందిన నూతన



వధూవరులైన కోరా చరణ్ & జననీలకు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆశీర్వదించారు. బుధవారం మిట్ట కండ్రిగలో పెళ్లి విందు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. టిడిపి సీనియర్ నాయకులు కోరా హరిప్రసాద్ కుమారుని వివాహం ఇటీవల జరిగింది. అసెంబ్లీ సమావేశాలు కారణంగా ఆ వివాహాన్నికి హాజరు కాలేకపోవడంతో ఇంటికి వెళ్లి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం తిరుమలరెడ్డి ఎన్ చిన్నబాబు, టి. కేశవులు నాయుడు. సి జనార్దన్ చౌదరి, కె నరసింహారెడ్డి, లెక్కల మహేష్ నాయుడు, సురేంద్ర నాయుడు, బి ధనుంజయులు, బి కోటేశ్వర్ రెడ్డి,, లెక్కల దినేష్ చౌదరి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న గోవిందానంద సరస్వతి స్వామీజీ



శ్రీకాళహస్తి,మార్చి11,మనం న్యూస్:జగద్గురు శంకరాచార్య బదరి జ్యోతిర్మఠ్ & ద్వారక శారద పీఠానికి చెందిన దీక్షిత శిష్యులైన గోవిందనంద సరస్వతి స్వామీజీ బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంను సందర్శించి శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞానప్రసూనాంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామీజీ ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.కె. వెంకటేశులు స్వామివారిని సాదరంగా ఆహ్వానించి, స్వామి అమ్మవార్లకు అభిషేకం, ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామీజీకి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, పురోహితులు అర్ధగిరి ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి, కృష్ణమూర్తి, శ్రీకాళహస్తి పట్టణ సీఐ ప్రకాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా నర్సింగ్ కాలేజీల సరసభ్య సమావేశం.

▪ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్.




తిరుపతి మార్చి 11 మనం న్యూస్ : తిరుపతి జిల్లా నర్సింగ్ కళాశాల యాజమాన్యం సర్వసభ్య సమావేశంలో నర్సింగ్ కాలేజ్ ల సమావేశం నిర్వహించారని తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో11/3/2026 ఉదయం 10 గంటలకు తిరుపతిలోని లార్విన్ హోటల్ నందు ,తిరుపతి జిల్లా చిత్తూరు జిల్లా అనంతపూర్ జిల్లా కడప జిల్లా నెల్లూరు జిల్లాలోని అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా ఇన్చార్జెస్ హాజరయ్యారు . ఈ మీటింగ్ నందు నర్సింగ్ కాలేజీలు మరియు స్కూల్స్ కి సంబంధించిన బర్నింగ్ ప్రాబ్లమ్స్ అయినటువంటి క్లినికల్ అఫిలియేషన్, స్కాలర్షిప్స్ మరియు తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది .

ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చెన్నా రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుదాసు ఉపాధ్యక్షులు రాష్ట్ర ప్రసాద్ రావు, తిరుపతి జిల్లా అధ్యక్షులు వై ప్రవీణ్ కార్యదర్శి రాకేష్ కిరణ్, కోశాధికారి విజయభాస్కర్, చీఫ్ పాట్రన్ శివరామరాజు, ఉపాధ్యక్షులు రమణారెడ్డి , ఎంసెట్ మల్లికార్జున పాల్గొన్నారు.

# రేణిగుంటలో ప్రైవేట్ ఆసుపత్రులపై డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

▪ రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే కఠిన చర్యలు డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్




రేణిగుంట మార్చ్ 11, 2026మనం ప్రాతినిధీ: రేణిగుంట పట్టణంలో నడుస్తున్న కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో తిరుపతి జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ బాలకృష్ణ నాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను పరిశీలించి, రిజిస్ట్రేషన్ పత్రాలు, వైద్యుల అర్హతలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఒక పంటి ఆసుపత్రిపై ఫిర్యాదులు రావడంతో తనిఖీల కోసం వచ్చినట్లు తెలిపారు. అయితే సంబంధిత ఆసుపత్రి మూసివేసి ఉండటంతో సమీపంలోని ఇతర ప్రైవేట్ ఆసుపత్రులను కూడా తనిఖీ చేసినట్లు చెప్పారు. మొత్తం ఐదు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను పరిశీలించామని, అందులో కొన్ని ఆసుపత్రులు సరైన రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్నట్లు గుర్తించామని వెల్లడించారు. కొన్ని చోట్ల అర్హత కలిగిన వైద్యులు ఉన్నప్పటికీ డిస్ట్రిక్ట్ అథారిటీ వద్ద అవసరమైన రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని గుర్తించామని తెలిపారు. అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన అనుమతులు కూడా కొన్ని ఆసుపత్రులు పొందలేదని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన అనుమతులు లేకుండా వైద్య సేవలు అందిస్తే సంబంధిత ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక ఆసుపత్రి విషయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినట్లు సమాచారం ఇచ్చారని, దానిని పరిశీలించి అవసరమైతే జిల్లా కలెక్టర్ అనుమతితో రిజిస్ట్రేషన్ మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. అదేవిధంగా ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నకిలీ వైద్యులు సేవలందిస్తున్నారనే ఫిర్యాదులు కూడా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని డీఎంహెచ్‌వో అన్నారు. అనుమతులు లేకుండా ఆసుపత్రులు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజలు కూడా అనుమానాస్పదంగా పనిచేస్తున్న ఆసుపత్రుల గురించి వైద్య శాఖకు సమాచారం అందించాలని డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ కోరారు.

# శాశ్వత గృహ లబ్దిదారులు తమ ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి.

▪ ఎంపీడీవో భానుమూర్తి రావు.



కలికిరి మార్చి 11 మనం న్యూస్ :కలికిరి మండలం లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పక్కా గృహాలు మంజూరై వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్న ఇండ్ల లబ్ధిదారులను ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులను ఎం.పి.డీ.వో భానుమూర్తి రావు కోరారు. కలికిరి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో కలిసి పీఎంఏవై ఇండ్ల లబ్ధిదారుల తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ కు రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల ఇండ్లను పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అందుకు అణుగుణంగా నేటి వరకు బిల్ నుండి ఆర్సి వరకు ఉన్న ఎస్ సీ, బీసీ లకు, 50 వేలు ఎస్టీ లకు 75 వేల రూపాయలు అదనంగా మంజూరు చేయడం జరిగిందన్నారు. అదనపు నిధులు మంజూరు చేసినా ఇంకనూ ఇంటి నిర్మాణాలు పూర్తి చేయని లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత వ్యవధి లో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయని లబ్ధిదారుల పేరిట మంజూరైన ఇంటి స్థలం, నిర్మాణం లోని ఇండ్ల ను రద్దు చేయుటకు అధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుందని అన్నారు. కావున నిర్ణీత గడువు లో లబ్ధిదారులు ఇండ్లను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. రమేశ్ రెడ్డి, ఎం.పి.డీ.వో భాను మూర్తి రావు, హౌసింగ్ డి.ఇ.రమణయ్య ఏఈ బి.చంద్ర శేఖర్ రెడ్డి మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# వైసిపి నాయకుడు బావాజాన్ ఇంట ఇఫ్తార్ విందు

▪ హాజరైన మైనార్టీ సోదరులు,పార్టీ నాయకులు

బి.కొత్తకోట మార్చి 11 మనం న్యూస్ : పట్టణంలోని వైసీపీ సీనియర్ నాయకుడు బీసీ కాలనీకి చెందిన బావజాన్ (బ్రిక్స్) పవిత్ర రంజాన్ మాసాన్ని ఒక్క పొద్దులు (రోజా) నిర్వహిస్తున్న ముస్లింలకు తన ఇంటి వద్ద బుధవారం ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు.ఈ విందుకు వైసిపి టౌన్ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ,ఒకటో సచివాలయం మాజీ కన్వీనర్ జి.చాంద్ బాషా,వైసిపి నాయకులు సంపతికోట మహమ్మద్ సాదిక్,ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇఫ్తార్ విందు ఎంతో పుణ్యప్రదమైందన్నారు.ఇందులో పాల్గొంటే అల్లా అనుగ్రహం లభిస్తుందన్నారు.బావాజాన్ ఇంట ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఏక గీత కుటుంబ సర్వే

▪ ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పురుషోత



వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 11: వెదురుకుప్పం మండలం కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పురుషోత్తం,పంచాయతీ అభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం, మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే యందు ఈరోజు వెదురుకుప్పం మండలం చిత్తూరు జిల్లా లో టాప్ లో ఉన్నంధుకు, పన్నులు 100 శాతం వసూళ్లు పూర్తి చేసినందుకు అందరూ పంచాయతీ అభివృద్ధి అధికారులని, సచివాలయ సిబ్బంధిని అభినందించడం జరిగింది. ఇంటింటికి చెత్త సేకరణ ఐ వి ఆర్ ఎస్ కాల్స్ లో 100% సాధించినందుకు నల్లవెంగనపల్లె, అగ్గిచేను పల్లి, పాతగుంట, మొండివెంగనపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారులను అభినందించడం జరిగింది. అప్ డేట్ ఇకెవైసి, పి4 బంగారు కుటుంబాలు, మరియు ఇతర సర్వేలని వెంటనే పూర్తి చేయవలసింధిగా ఆధేశించడం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గోనడం జరిగింది.

# బహదూర్ పేటలో భక్తి శ్రద్ధలతో గంగమ్మ జాతర



శ్రీకాళహస్తి, మార్చి11,మనం న్యూస్:శ్రీకాళహస్తి పట్టణంలోని బహదూర్ పేటలో గంగమ్మ జాతర అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. గ్రామ దేవత అయిన గంగమ్మ తల్లిని భక్తులు విశేష భక్తితో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ జాతరలో భక్తుల సందడి నెలకొంది. మహిళలు బోనాలు సమర్పించి, గ్రామ శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు.స్థానిక యువకులు, గ్రామ పెద్దలు కలిసి జాతర ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో బహదూర్ పేటలో గంగమ్మ జాతర భక్తుల కోలాహల మధ్య ఘనంగా జరిగింది.

# శ్రీకాళహస్తి పురపాలక సంఘం అధికారులు నిరుపేదలు కాలనీలలో త్రాగునీరు బంద్

▪ ఎంతవరకు సమంజసం, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించాలి: సిపిఐ.



శ్రీకాళహస్తి, మార్చి11,మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం అధికారులు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించలేదని నిరుపేదలు నివసించే కాలనీలలో త్రాగునీరు బందు చేయడం ఎంతవరకు సమంజసమని శ్రీకాళహస్తి నియోజకవర్గం సిపిఐ నేత జనమాల గురవయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం అధికారులు బడుగు బలహీన వర్గాల కాలనీలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఇంటి పన్నులు చెల్లించకపోతే త్రాగునీరు సరఫరా నిలిపివేస్తామని చెప్పి త్రాగునీరు లేకుండా చేయడం జరుగుతున్నది. దీని ఫలితంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలు ప్రజలు త్రాగునీరు లేకుండా అల్లాడిపోతున్నారు. సంబంధిత కమిషనర్ వాస్తవాలు పరిశీలించకుండా ఏ కమిషనర్ చేయని విధంగా తాగునీరు బందు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ ప్రభావం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత రావడం జరుగుతున్నది. వెంటనే స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ స్పందించి శ్రీకాళహస్తి పట్టణంలో దళిత గిరిజన కాలనీలలో త్రాగునీరు సరఫరా చేయాలని కోరారు. చెంచులక్ష్మి యానాధ కాలనీ, వియ్యంపల్లి దళితవాడలలో ఇంటి పనులు చెల్లించమని పురపాలక సంఘం అధికారులు తిరుగుతున్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి పట్టణంలో వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, పారిశ్రామివేతలు దగ్గరకి ఎందుకు పోవడం లేదని కోరారు. శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం అధికారులు పేదల కాలనీలపై పెత్తనం చాలా ఇస్తే చూస్తూ ఊరుకోమని, ఉద్యమాలతో ప్రజల సమీకరించి ఉద్యమిస్తామని తెలిపారు.

# అనుమానస్పదంతో వ్యక్తి మృతి



ఎస్ ఆర్ పురం మర్చి 11 మనం న్యూస్... ఎస్ఆర్ పురం మండలంలోని అనుమానాస్పదంతో యువకుడు మృతి చెంద సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు ఎస్ఆర్ పురం ఏ ఏ డబ్ల్యూ, గ్రామానికి చెందిన పి. మాతయ్య మంగళవారం ఉదయం గ్రామం సమీపంలో నాగయ్య కుంట చెక్ డాం వద్ద రక్తపు గాయాలై పడి ఉండగా, గ్రామస్తులు చూసి, అతనికి ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేయించారు. ఆ తరువాత ఇంటికి తీసుకొచ్చారు. బుధవారం రాత్రి మాతయ్య చనిపోవడంతో, మాతయ్య తల్లి